**కథ**

# బలిదానం

**మార్చి నెల వెళ్ళింది. పరీక్షలయ్యాయి. సెలవులిచ్చారన్న సంతోషం పిల్లల్లోగానీ, పిల్లల్ని స్కూలుకి తయారుచేసి పంపించే హడావిడి రెండునెలలపాటు వుండదనే రిలీఫ్ తల్లిదండ్రుల్లోగానీ కనిపించడం లేదు. అది ఒకప్పటి ముచ్చటైపోయింది. ఇప్పుడంతా టెన్షన్.**

రిజల్టెప్పుడొస్తాయి? ఎంత పర్సెంటేజి వస్తుంది? ఇంటర్లో ఎక్కడ చేర్చాలి? లోకల్లోనా? వేరే వూళ్ళోనా? డేస్కాలరా? రెసిడెన్షియలా? ఇంటరొక్కటేనా? ఎమ్సెట్, సీబీయస్యీ, ఐఐటీ కోచించుకూడానా? ఇంతకీ పాసా? ఫెయిలా? పాసైతే ఓకే. ఫెయిలైతే..? మళ్ళీ యిన్స్టెంటు ఎగ్జామ్సుకి తయారవ్వాలి.

ఇన్ని లెక్కల్తో అందరూ వుక్కిరిబిక్కిరైపోతుంటే టెంత్ రిజల్టు వచ్చేసాయి. నెట్కేఫ్లో యిరవై రూపాయలు కట్టి వెళ్ళి చూసుకుని వచ్చాడు వంశీ. తన నెంబరు లేదు. అతనికి తెలుసు. ఏదో అద్భుతం జరిగితే తప్ప తను పాసవడని, అద్భుతం జరుగుతుందనే వెళ్ళాడు. జరగలేదు.

వెంటనే యింటికి వెళ్ళాలనిపించలేదు. పార్కులో ఒక మూలకి ముడుచుకుని కూర్చున్నాడు. ఫెయిలైనందుకు దిగులుకాదు, ఆ క్షణాన్న అతని మనసులో వున్నది. తను ఫెయిలవ్వడానికి ఎవరో కారణమనే కోపం. తమ యిల్లు అందరిళ్ళలా వుండదు. నాయనమ్మదే పైమాట. ఆవిడ పైకి కనిపించేలా పెత్తనం చెయ్యదుగానీ అభిప్రాయాలని ప్రకటించి, అవి నిర్బంధ్వంగా అమలయ్యేలా చూసుకుంటుంది. టెన్త్లో ట్యూషన్ పెట్టించమని తనడిగితే అక్కర్లేదని ఆవిడే నిర్ణయించింది.

* * *

"వంశీ రిజల్టు చూసుకుంటానని వెళ్ళాడు. ఇప్పటికింకా రాలేదు" అంది పావని భర్తతో. అతను టీవీలో ఏదో సీరియల్ని ఆసక్తిగా చూస్తున్నాడు.

"వాడే వస్తాడు. ఫ్రెండ్సుతో ఎటేనా వెళ్ళాడేమో" స్క్రీన్ మీంచీ దృష్టి తిప్పకుండా జవాబిచ్చాడు రాజేష్.

అత్తగారక్కడే వుంది. చురుక్కుమనేలా చూసింది పావనిని. ఆడవాళ్ళు భర్తతో సుఖపడకుండా వుండేందుకు అత్తపోస్టుల్ని సృష్టించాడు దేవుడు. ఆ యింట్లో పావనిది యిండిపెండెంటు సీటు బైటి ప్రపంచంకోసం. ఆమె వాళ్ళని సపోర్టు చెయ్యాల్సిందేగానీ ఆమెని వాళ్ళెవరూ కూడా ఒక వ్యక్తిగా గుర్తించరు.

ఉనికిని నిలుపుకోవడానికి ఆమె చేసే పోరాటం, రాజేష్తో తనకో అనుబంధం వుందనే విషయాన్ని తెలియపరిచే ప్రయత్నం. పిల్లలకోసం ఆమె పడే ఆరాటం అన్నీ అర్థరహితంగా అనిపిస్తాయి రాజేశ్వరమ్మకి. అందుకే కోడల్నలా చూసింది. ఆవిడలా చూస్తే చాలా చిరాకు పావనికి. దాన్నెలా తెలియజెప్పాలో తెలీక వూరుకుంటుంది. ఆమె అలా వూరుకోవడంతో తనకి భయపడ్తోందనుకుంటుంది రాజేశ్వరమ్మ.

"ఈసారి బాగా రాయలేదన్నాడు వాడు. రిజల్టెలా వచ్చిందో యేమో!" అంటూనే వుంది పావని-

వంశీ యింట్లోకి అడుగుపెట్టాడు. కేజువల్గా తలతిప్పిన రాజేష్కీ, ఆతృతగా చూసిన పావనికీ కూడా వాడి వాలకమే జవాబు చెప్పింది. రిమోట్ అలాగే టీ పాయ్ మీద పడేసాడు రాజేష్.

"ఇలారా!" పిలిచాడు కొడుకుని. వాడు బెరుగ్గా దగ్గరకెళ్ళి నిలబడ్డాడు.

"ఎందులో పోయింది? ఎన్నింట్లో పోయింది?"

"..."

"అన్నింట్లోనూనా?"

"....."

"మాట్లాడవేంట్రా? జవాబెందుకు చెప్పవు?" అరిచాడు రాజేష్. అతని కోపమంతా భార్యమీదికి మళ్ళింది.

"నువ్వేదో వీడి చదువదీ చూసుకుంటున్నావని యింత కాలం పట్టించుకోలేదు. వీడేం చదువుతున్నాడో, ఎవర్తో తిరుగుతున్నాడో అసలెప్పుడేనా చూసావా? ఇంత బాధ్యత తెలీని మనిషిని నేనెక్కడా చూడలేదు. జాబ్ చెయ్యగానే సరికాదు. ఆఫీసులో పడీ పడీ చేసి, అందరితోటీ మంచి అనిపించుకోగానే సరిపోదు. ఇంట్లో కూడా అలాంటి డెడికేషనుండాలి" అన్నాడు.

పావని ముఖం ఎరుపెక్కింది.

వెంటనే జంటకవిలా రాజేశ్వరమ్మ అంది. "డిగ్రీ వెలగబెట్టి ఏం లాభం? నీకన్నా నేను నయం. నా పిల్లల్ని ప్రయోజకులని చేసుకున్నాను. మడత నలగని చీరకట్టుకుని, భుజానికి బేగు తగిలించుకుని పదయ్యేసరికి ఆఫీసుకి పరిగెత్తగానే సరికాదు. పిల్లల చదువులూ, మంచి చెడ్డలూ కూడా నీ బాధ్యతేననుకోవాలి."

పావని ముఖం మరింత జేవురించింది. కొడుకు పరీక్ష తప్పాడన్న బాధకన్నా, వాళ్ళిద్దరూ ఒకటై తనని తప్పుపడుతున్నారన్న అవమానం కన్నా ఎక్కువగా కొడుక్కి ఎస్కేపిస్టు సిద్ధాంతాన్ని నేర్పిస్తున్నారన్న ఆవేదన ఎక్కువైంది. వంశీకేసి తిరిగింది. వాడి కళ్ళలో ఎక్కడా గిల్టీ కాన్ఫిడెన్స్ లేదు. తప్పు జరిగిందని గుర్తించాడు గానీ ఆ తప్పు తనదేనన్న గుర్తింపులేదు. ఆమె గుండె భగ్గుమంది. రెండడుగుల్లో వాడిని సమీపించి కాలరుగుంజి పట్టుకుని, చెంప మీద బలంగా కొట్టింది.

అనుకోని ఆ సంఘటనకి అందరూ తెల్లబోయారు. వంశీ చెంపపట్టుకుని తల్లిని అపనమ్మకంగా చూసి గిరుక్కుమని తిరిగి బెడ్రూమ్లోకి వెళ్ళిపోయాడు.

"వాడిని కొడతావేమే?" ముందుగా తేరుకుని అడిగింది రాజేశ్వరమ్మ.

ఎన్నో ఏళ్ళుగా వోర్చుకున్న అనుభవాలన్నీ తిరుగుబాటు చేసాయి పావని మీద. "మిమ్మల్ని కొట్టలేక" అంది పదునుగా.

"పావనీ!" రాజేష్ కోపంతో అరిచాడు. అతని కోపాన్ని పట్టించుకోలేదామె.

"మిమ్మల్ని కూడా.." అదే స్థాయిలో జవాబిచ్చింది. "మీ మూర్ఖత్వాన్ని యిన్నేళ్ళు భరించినందుకు నన్ను నేను కొట్టుకోవాలి. అలా చేస్తే పిచ్చిదాన్నంటారంతాను. అందరిదాకా ఎందుకు? మీరిద్దరే అంటారు. ఇంట్లో యిరవై నాలుగ్గంటలూ టీవీ మోగుతుంటే వాడికి చదువుమీద శ్రద్ధ ఎలా పుడుతుంది? ఎన్నిసార్లు చెప్పాను. మీకీ విషయం? అమ్మకి టైం పాసెలా అవుతుందనేవారు. అరవయ్యేళ్ళ మనిషావిడ. ఏ పుస్తకమో చదువుకుంటూ కాలక్షేపం చేసుకోవాలిగానీ టీవీకి అతుక్కుపోయి కూర్చోవడమేమిటి?" నిలదీసి అడిగింది.

"బావుందమ్మా! ఉరుము వురిమి మంగళం మీద పడినట్టు మధ్యని నామీదనా మీ కోపమంతాను?" సాగదీసుకుంది రాజేశ్వరమ్మ.

"మా మధ్యలోకి మీరు రాకండి" కటువుగా జవాబిచ్చింది పావని.

ఆమె కాఠిన్యానికి రాజేష్ జంకాడు. భార్యని కొత్తగా పరిచయమైనట్టు చూసాడు. ఏమైంది పావనికి? ఇన్నేళ్ళ మౌనం తర్వాత హఠాత్తుగా ఎందుకిలా విరుచుకుపడుతోంది?

"వాడు ట్యూషను పెట్టించమన్నాడు. హాస్టల్లో వుంటానన్నాడు. మీరొక్కసారేనా పట్టించుకున్నారా?"


"వాటన్నిటికీ డబ్బు కావద్దా?" ఇబ్బందిగా అడిగాడు.

"నా జీతం కూడా మీకే యిస్తున్నాను. ఇన్నాళ్ళూ అడగలేదు. ఇప్పుడేనా మీరామాట అన్నారుగాబట్టి అడుగుతున్నాను చెప్పండి. ఇద్దరి జీతం ఏమవుతోంది?"

రాజేష్ జవాబు చెప్పలేదు. అతను చెప్పడనీ, చెప్పలేడనీ కూడా పావనికి తెలుసు. తమ కుటుంబం మీద ఆధారపడి ఒక పేరాసైట్ బ్రతుకుతోంది. అది మరిది కుటుంబం. మరిదికి సరైన వుద్యోగం లేదు. భార్యా, యిద్దరు కొడుకులూ వున్నారు. వాళ్ళు, తమతో సమానంగా బ్రతుకుతున్నారు. డబ్బు కావాల్సినప్పుడల్లా అతను తల్లికి ఫోన్ చేస్తాడు. ఆవిడ రాజేష్కి చెప్తుంది. అతను పంపిస్తాడు. అతని సంపాదనతో వాళ్ళ కుటుంబం, తన సంపాదనతో తమ కుటుంబం నడుస్తోంది. భర్తతో తనకి చనువు లేదు. తామిద్దరిమధ్యా అత్తగారనే అడ్డుగోడ వుంది. దాన్ని తను అధిగమించలేదు. తన జీతం అతనికివ్వాలి. తన ఖర్చులూ, అవసరాలూ

అతనికి చెప్పాలి. అతను మాత్రం అన్నీ తల్లితో చర్చించుకుంటాడు.

"మీరు చెప్పరని నాకు తెలుసు. ఇద్దరం తెచ్చుకుంటున్నా మనకి చెప్పుకోదగ్గ బేంకు బేలన్సుగానీ ఆస్థిగానీ లేదు. పదహారేళ్ళు మీరు మన కుటుంబానికి సారధ్యం వహించారు. కొన్నాళ్ళు నాకివ్వండి ఈ నెలనుంచీ మీ జీతం



నాకివ్వాలి. ఇల్లనేది ఎలా వుండాలో నేను చూపిస్తాను" ఒకసారి బైటపడ్డాక మళ్ళీ ఎప్పుడో ఎందుకని అప్పుడే అనేసింది.

రాజేశ్వరమ్మ డేగకళ్ళతో యిద్దర్నీ చూస్తోంది. కొడుకెక్కడ వూ అనేస్తాడోనని గుండె గుబగుబలాడింది. సరేననేస్తే ఎలా కుదుర్తుంది? అన్నదమ్ముల మధ్య అభిమానాలుంటాయిగానీ బైటినుంచీ వచ్చిన కోడళ్ళకెందుకుంటాయి? భార్యాభర్తలిద్దరి జీతం పావని తీసుకుని దాచేసుకుంటే అక్కడ చిన్నకొడుక్కెలా నడవాలి?

"ఇప్పుడింత గొడవ దేనికి? చిన్నతనం..సరిగ్గా చదవలేదు వాడు. దగ్గర కూర్చోబెట్టుకుని చదివిస్తే వాడే దార్లోపడతాడు" తల్లి మనసు చదివినట్టు అన్నాడు రాజేష్.

"మీరు కూర్చోబెట్టుకుని చదివిస్తారా?"

"నాకా? నాకూ కుదుర్తుంది? టైమెక్కడ మిగుల్తుంది?"

"మీకే లేని తీరిక నాకెక్కడి నుంచీ వస్తుందనుకుంటున్నారు? మీకు యిరవై నాలుగ్గంటలూ, నాకు నలభై ఎనిమిది గంటలూ యిచ్చాడా దేవుడు?" వ్యంగ్యంగా అంది పావని.

"బాగుందమ్మా! ఏదో..తీరిక చేసుకుని చెప్పుకోవాలిగానీ పంతానికిపోయి పిల్లవాడినలా గాలికొదిలేస్తారా?" రాజేశ్వరమ్మ కలగజేసుకోకుండా వుండలేకపోయింది.

పావని ఆవిడని అసహ్యంగా చూసి అక్కడ్నుంచీ లేచి వచ్చేసింది. ఆ చూపు..రాజేష్ గుండెల్లోంచీ దూసుకుపోయి కలవరాన్ని రేపింది. గుప్పిలి మూసి వుంటే అందులో ఏముందో తెలీదు. ఏదో వుందనే భ్రమలో వుంటాం. ఆ భ్రమ మనకి ఎన్నో చెయ్యడానికి వుత్తేజాన్నిస్తుంది. ప్రోత్సాహాన్నిస్తుంది. దాన్ని తెరిచాక..అందులో ఏమీ లేదని తెలిసాక భార్య మనసులో తనకిగానీ తల్లికిగానీ ఎంతపాటి విలువా, గౌరవం వున్నాయో అర్థమైంది రాజేష్‌కి. అతని తల వంగిపోయింది. అహం దెబ్బతింది.

యస్. శ్రీదేవి

కొడుకు పడుకున్న దగ్గరికి వెళ్ళింది పావని. పరుపుమీద దిళ్ళు చిందరవందరగా వున్నాయి. దుప్పటి ముడుచుకుపోయింది. దిండులో తలదూర్చుకుని వున్నాడు వంశీ. ఆమె మనసు ఆర్ద్రమైంది.

"వంశీ!" మంచం మీద కూర్చుని తలమీద చెయ్యి వేస్తూ ఆర్ద్రంగా పిలిచింది. వాడా చేతిని కోపంగా తోసేసాడు.

"సారీ నాన్నా!" మృదువుగా అంది.

"ఎందుకు, సారీ? ఎన్నిసార్లడిగాను, మేథ్స్, ఫిజిక్సు ట్యూషన్స్ కావాలని? నాకు చదువుకోవడానికి వేరే గది

కావాలని? ఇప్పుడు నా ఎగ్జాం పోయింది. అందర్లోనూ నాకెంత యిన్సల్టు?"

"నీకేనా, యిన్సల్టు? నాకు కాదా?"

"అందుకేనా, నన్ను కొట్టావు?"

"పిల్లలు, తప్పు చేస్తే పెద్దవాళ్ళకి కోపం రాదా?"

"నేనేం తప్పు చేసాను?"

"వద్దంటున్నా వినకుండా అంతంతసేపు టీవీ చూస్తారా? బామ్మా, నాన్నా వినరు. వాళ్ళ టైం పాస్ కోసం చూస్తారు. వాళ్ళింక లైఫ్‌లో సాధించేదీ ఏదీ లేదు. పోగొట్టుకునేదీ ఏదీ లేదు. మరి నీ తెలివేమైంది? చదువుకుని పైకి రావాలని నీకు లేదా?"

వంశీ దిండులో మరింత మొహం దాచుకున్నాడు. తల్లి యిలా మాట్లాడుతుంటే ఎంతో ఓదార్పుగా అనిపించింది. అమ్మ ఎప్పుడూ అంటూనే వుండేది, పెరట్లోనో బెడ్‌రూమ్‌లోనో కూర్చుని చదువుకొమ్మని. కానీ తన ధ్యాసంతా టీవీమీదే వుంటుంది. నెలల తరబడి సాగే సీరియల్స్, వాటిలోని యాక్టర్లు, యాంకర్స్...అంతా చిరపరిచితులైన మిత్రుల్లా అనిపించి, వాళ్ళని చూడకుండా వుండలేకపోయేవాడు. ఇంకా సినిమాలు, పాటలు..తలెత్తాలనిపించలేదు వాడికి.

"నాన్నతో మాట్లాడతాను. హాస్టల్లో వుండి చదువుకుంటావా?" లాలనగా అడిగింది.

చప్పున లేచి కూర్చున్నాడు. "నిజంగానా?" నమ్మలేనట్టు అడిగాడు.

వాడి ఆత్రం చూసి నవ్వింది పావని. "నిజంగానే, ముందు యిన్‌స్టాంట్ ఎగ్జామ్స్‌కీ తర్వాత యింటరుకీ మంచి యిన్‌స్టిట్యూషన్సేం వున్నాయో తెలుసుకుంటాను. కానీ ఒక్క విషయం. నీలో చదవాలన్న కోరిక వుండాలేగానీ ఎక్కడ చదివినా ఒకటే" అంది. అని, "రా అన్నం తిందువుగాని. ఎక్కడికెళ్ళావు. ఇంతసేపు?" అంటూ వెంటనే మాట మార్చేసింది.

"పార్కులో కూర్చున్నానమ్మా!"

"ఒక్కడివేనా? ఎందుకు?"

"ఇంటికి రావాలనిపించలేదు"

చాలా నిస్సంకోచంగా తన భావాలన్నీ చెప్పాడు. పిల్లల్ని తిట్టీ కొట్టీ భయాన్ని సృష్టిస్తే వాళ్ళలోని ఈ నిజాయితీ చచ్చిపోతుంది. మరెప్పుడూ వాడిని కొట్టకూడదనుకుంది పావని.

"లేరా! లే. అన్నం పెడ్తాను. కాళ్ళూ చేతులూ కడుక్కుని రా."

మరోసారి చెప్పి, లేచింది. వంటింట్లోకి వెళ్ళేసరికి టేబుల్ మీద అన్నీ రెడీగా వున్నాయి. ప్రీతి పనది.

"వాళ్ళిద్దరూ ఒకటే గుసగుసలు చెప్పుకుంటున్నారు" తల్లిని చూడగానే లోగొంతుతో చెప్పింది ప్రీతి. చిన్న నిట్టూర్పొకటి వెలువడింది పావని గొంతులోంచీ.

బామ్మమీద, తండ్రిమీద స్పయ్యింగ్ చేస్తుంది ప్రీతి. పావని తప్పని చెప్పినా వినదు. నీ గురించి వాళ్ళు చెప్పుకుంటున్నప్పుడు నేనెందుకు వినకూడదు? అంటుంది. పెళ్ళి చేసుకుంటూ ఎంతో సంస్కారవంతమైన కుటుంబాన్ని ఏర్పరచుకోవాలని కలలుగంది పావని. అంతా దానికి భిన్నంగా జరుగుతోంది.

"చాలా బోల్డ్‌గా మాట్లాడావమ్మా, నాన్నతో ఆ విషయాన్ని" అంది ప్రీతి తనే మళ్ళీ.

"చిన్నపిల్లవి. చిన్నపిల్లలా వుండు" కసిరింది పావని. ప్రీతి వంశీకన్నా రెండేళ్ళు చిన్నది. ఐనా ఆరిందాలా వుంటుంది ఇద్దర్నీ పక్కపక్కని నిలబెడ్తే అక్కాతమ్ముళ్ళనుకుంటారు. కాసేపు వూరుకుంది ప్రీతి. మళ్ళీ తనే అంది. "వంశీని కొట్టకుండా వుండాల్సింది" అని. చురుగ్గా చూసింది పావని. ఠక్కుమని నోరుమూసేసుకుని పుస్తకంలో తల దూర్చింది ప్రీతి. ఆ పిల్ల తల్లి వెంబడే వుంటుంది. వంటింట్లోనే ఒక మూల మినీ స్టూలేసుకుని కూర్చుంటుంది. అక్కడే చదువుకుంటుంది. తల్లికి కబుర్లు చెప్తుంది. చిన్న చిన్న పనులు సాయపడ్తుంది. చదువుకోవాలనే తపన చాలా ఎక్కువ పిల్లకి- ఫస్టురేంకు ఎవరికీ పోనివ్వదు. మండుటెండలో చిరుజల్లులా అనిపిస్తుంది పావనికి కూతురు.

* * *

ఇన్‌స్టాంట్ ఎగ్జామ్స్ కోసం మంచి కోచింగ్ సెంటరు వెతికి వంశీని చేర్పించింది పావని ఇంటరు కూడా రెసిడెన్షియల్లోనే వెయ్యాలని ఆలోచిస్తుంటే-

"ఉన్న వూళ్ళో రెసిడెన్షియల్లో ఎందుకే? బోల్డు ఖర్చు. వీళ్ళు తినే తిండికి ఏడాదికి పాతిక వేలు దండగ" అంది ప్రమద. ఇద్దరూ పదేళ్ళుగా కలిసి పనిచేస్తున్నారు. మంచి ఫ్రెండ్సు. ఇంట్లో పరిస్థితులు క్లుప్తంగా చెప్పుకొచ్చింది పావని.



"వంశీ ఎగ్జామ్స్ తప్పేదాకా నేనూ ఆ విషయాన్ని సీరియస్‌గా తీసుకోలేదు. ఉన్నవి మూడు గదులు. హాలూ, కిచెను, మా బెడ్రూం. ఏ మూల చిన్న శబ్దమైనా యిల్లంతా వినిపిస్తుంది. అందులోనూ టీవీ. వీడు దానికి ఎడిక్టైపోయాడు. అందులోంచీ బైటికి తీసుకురావాలి. రెండోది. వాడికోసం మేం ఏదైనా చేస్తామనే నమ్మకం పుట్టాలి. డబ్బుకన్నా అది చాలా ముఖ్యం."

"మనుష్యులసలు పద్ధతిగా ఆలోచించడం మానేసారే. దాన్ని స్వార్థమని కూడా అనలేం. అసంబద్ధత. స్వార్థమైతే వాళ్ళ మంచి వాళ్ళు చూసుకుంటారు. పిల్లల్ని పైకి తెచ్చుకుంటారు. వాళ్ళు పిల్లాపాపల్తో హాయిగా వుంటే సంతోషపడతారు. కొడుకు కావాలి, కోడలక్కర్లేదు-అనుకునే వాళ్ళతోనే చిక్కంతా వస్తుంది"

"ఆవిడది కాదు తప్పంతా. రాజేష్‌దే. తను, భార్యా పిల్లలు, అనుకోడతను. అమ్మ, తమ్ముడు, నేను - అనే స్టేజిలోంచి బైటికి రావటం లేదు"

"మీ మరిదేం చేస్తాడు?"

"మేం సంపాదించి పెడితే ఖర్చు చేస్తాడు"

"నువ్వసలు జీతమంతా తీసికెళ్ళి మీవారికెందుకిస్తావు? కొంత తీసి దాచుకోవచ్చుకదా?"

## ఇమేజ్‌ని పట్టించుకోను

**'పడ్డానండీ ప్రేమలో మరి...' అంటూ యువతరం గుండెల్లో గుబులు రేపిన గజాలా గుర్తుందా? తాజాగా 'రాంబాబు గాడి పెళ్లాం' చిత్రంలో నటించిన గజాలా ఆ చిత్రం విడుదలై హిట్ అయితే మరిన్ని అవకాశాలొస్తాయంటోంది. 'ఈ చిత్రం విడుదల కోసం నేను ఎంతో ఎదురుచూస్తున్నాను. ఈ సినిమాలో నాకంటూ పేరుండదు. రాంబాబుగాడి పెళ్లాం అంటారు తప్ప నాపేరు ఎవ్వరూ పిలవరు. దర్శకుడి ఈ ఐడియా నాకెంతో నచ్చింది. అందుకే వెంటనే ఒప్పేసుకున్నాను' అని చెబుతోంది గజాలా. ఇమేజ్ గురించి నేను పట్టించుకోనంటున్న గజాలా బ్రేక్ కోసం ఎదురుచూస్తోంది.**

"మాలో మాకు దాపరికమేమిటనుకునే దాన్ని. కానీ అతను నన్నూ, పిల్లల్నీ వేరుగా చూస్తాడనుకోలేదు"

"వేరుగా చూడటమేమీ లేదు" చురుగ్గా అంది ప్రమద.

"నీ జీతం తీసుకున్నప్పుడేమైపోయిందీ వేర్పాటు? అసలు తప్పంతా నీదే. చదువుకుని, వుద్యోగం చేసి, సగం బాధ్యత మోస్తున్నప్పుడు సమానంగా హక్కుల్ని కూడా తీసుకోవాలి. వాటినెవరూ యివ్వరు. మనమే తీసుకోవాలి. ఆడవాళ్ళకి చదువు చదువంటారుగానీ, లోకజ్ఞానం పూర్తిగా

నశించిపోతోంది. మననీ మన పిల్లల్నీ కాపాడుకునే తెలివి లేకపోతే ఎలా?''

"మా మరిదికి జాబ్ లేదు. భార్య, యిద్దరు కొడుకులు. కుటుంబం ఎలా నడుపుతున్నాడోనని ఆశ్చర్యపడేదాన్ని. మావారు కొంత పంపుతుంటారని తెలుసు. ఎంత...అనేది నేనెప్పుడూ తెలుసుకోలేకపోయాను.''

"అదే తెలివితక్కువతనమంటే, రాజేష్‌లాగే అతనూ మగవాడు. భార్యాపిల్లల్ని పోషించుకునే బాధ్యత అతనిది. ఆమె కూడా వుద్యోగం చెయ్యాలా అక్కర్లేదా అనేది వాళ్ళ సమస్య.''

"ఆమె బాగా డబ్బుగలవాళ్ళమ్మాయి. ఇతను మోసం చేసి చేసుకున్నాడు. పరువుకోసమో, మాటకోసమో వీళ్ళు భయపడుతున్నారనుకుంటా.''

"ఎంతకాలం?''

"అదే నాకూ తెలీడం లేదు. మా తోటికోడలు చాలా గట్టిది. తను, తన పిల్లల బాగూ చూసుకుంటోంది. ఎక్కడ తేడా వచ్చినా వూరుకోదు. మావారికా తెలివితేటలు లేవు'' అంది పావని. ఆమెకి భర్తన్నా, యిల్లన్నా ఆఖరికి ఈ వుద్యోగమన్నా విరక్తి కలుగుతోంది. పిల్లలకి కావలసినవి సమకూర్చలేనప్పుడు ఎందుకు తను పడీ పడీ అన్నిటినీ పట్టుకుని వేళ్ళాడటం అనిపిస్తోంది.

ప్రమద ఓదార్పుగా భుజం తట్టింది.

* * *

మెళ్ళో గొలుసూ, చేతిగాజులూ బేంకులో పెట్టి లోను తీసుకుంది పావని కావాలనే పసుపుతాడు కట్టుకుని మట్టిగాజులేసుకుంది. తేడా కనిపించకుండా గోల్డు కవరింగుని వేసుకోవచ్చు. కానీ అలా చెయ్యలేదు. ఆమె అలా తిరుగుతుంటే రాజేష్ ఎదురుపడలేకపోయాడు. రాజేశ్వరమ్మ బుర్రలో మాత్రం మెరుపులాంటి ఆలోచన మెరిసింది.

"రవి కొడుకు.. నీ కొడుక్కన్నా కూడా తెలివైనవాడు. టెన్తే పాసు కాలేని వాడికి ఇంత ఖర్చు పెడ్తోంది నీ భార్య. వీడితోబాటు వాడికీ ఏదో ఒకటి చేస్తే పైకొస్తాడు'' అంది రాజేష్‌తో.

"డబ్బేదమ్మా?'' ఇబ్బందిగా అడిగాడతను.

"అంటే నీ జీతం దానికిచ్చి కూర్చుంటావా?'' ఆవిడ తెల్లబోయింది.

"ఇవ్వకేం చెయ్యను? తనీ విషయంలో చాలా పట్టుదలగా వుంది. చూసావుగా, బంగారం తీసేసి తిరుగుతోంది''

"వాడితోపాటే వీడూను. వేణు నీకేమైనా పైవాడా? తమ్ముడి కొడుకేగా? వాడికే బాధ్యత తెలిస్తే నిన్నూ, నీ భార్యనీ ఇలా దేవిరించాల్సిన అవసరం వచ్చేది కాదు'' అని ఏడ్చింది. రాజేష్ మెత్తబడేవాడే. కానీ రాత్రి పావని బెడ్‌రూంలో అతనికి వార్నింగిచ్చింది.


"మీరీ నెల జీతం తెచ్చి నాకివ్వకపోతే మర్యాదగా వుండదు. ఇంటిని పట్టించుకోకుండా తిరుగుతున్నారని మీ ఆఫీసుకొచ్చి కంప్లెయింటిస్తాను'' అంది. అతను బెదిరాడు.

ఇలా కాదని రాజేశ్వరమ్మ ఫోన్ చేసి చిన్నకొడుకు రవిని పిలిపించింది. భార్యాపిల్లల్తో వచ్చి వాలాడతడు.

"నేనూ రెసిడెన్షియల్‌లో చేరతాను పెదనాన్నా! అక్కడైతే బాగా చెప్తారు. ఎన్విరాన్‌మెంటు కూడా బావుంటుందిట'' అని వేణు చేత అడిగించింది. వాడు వంశీ కన్నా కొద్దిగా పెద్దవాడు టెన్త్ మంచి మార్కుల్తో పాసయ్యాడు.

"వేణు చాలా ఇంటలిజెంట్ బావగారూ! మంచి కోచింగ్ ఇప్పిస్తే ఐఐటీలోనో నిట్‌లోనో తేలతాడు'' అంది రవి భార్య విద్య.

రాజేష్ ఎటూ మాట్లాడలేకపోయాడు. అతను మొదట్లో తల్లి ప్రభావంలో వున్నాడు. ఇప్పుడు పావని ఇన్ఫ్లుయెన్స్‌లోకి వెళ్ళిపోయాడు. అందులో అస్పష్టమైన ఐచ్ఛికత కూడా వుంది.



"చూడు విద్యా! మా పెళ్ళయి ఇప్పటికి పదహారేళ్ళు. మీ బావగారు తన జీతం ఎక్కడ తగలేసి వస్తున్నారో తెలీదు. ఈ మూడు గదుల కొంపలో పడేసి మగ్గబెడుతున్నారు. ఇద్దరం తెచ్చుకుంటున్నామన్నమాటేగానీ పిల్లలకి వేరే గది కూడా లేదు. వంశీని హాస్టల్లో వెయ్యడానికి నా బంగారం తాకట్టుపెట్టాను. నీది కూడా ఇస్తే తాకట్టు పెడదాం. వేణుకి సరిపడా డబ్బొస్తుంది. ఈ ఏడాదికి గట్టెక్కుతాం. తర్వాత మాకంటే ఉద్యోగాలున్నాయి. మరి మీరు?'' అంది పావని మధ్యలోకి చొరబడి.

ఆమె నోరు తెరచి ఎప్పుడూ గట్టిగా మాట్లాడడం చూడని విద్య ఆ ధాటికి బెదిరింది. రవికి సరయిన ఉద్యోగం లేదు. ఎక్కడా నిలకడగా చెయ్యడు. ఐనా కుటుంబం సాఫీగా సాగుతోంది. బావగారు సర్దుతున్నారని తెలుసు. ఎంతో తెలీదు. ఇంత అసంతృప్తిని సృష్టించి అనీ తెలీదు. ఇప్పుడు పావని అన్ని మాటలంటుంటే బాధ కలిగింది. ఆమె అనడంలో తప్పులేదు. రవికి సరయిన సంపాదన లేకుండా ఆశించడమే తప్పు. కానీ ఉచితానుచితాలు ఆలోచించితే అభిమానపడితేనూ పిల్లలెలా పైకొస్తారు? వాళ్ళకో దారెలా ఏర్పడుతుంది? ఐనా తమకి అత్తగారి మద్దతుంది ఆవిడే ఏదో ఒక ఏర్పాటు చేస్తుందనుకుంది. ఆమె ఆశించినట్టే రాజేశ్వరమ్మ పావనితో తలపడింది.

"ఏమిటే తెగ నీలుగుతున్నావు? నా కొడుకు సంపాదన. వాడిష్టం. నీ బాబు ముల్లేం తెచ్చి పెట్టలేదుగా? ఐనా మా ఇంటి విషయాల్లో నువ్వెందుకు కలగజేసుకుంటున్నావు? ఎక్కడుండాల్సిన వాళ్ళు అక్కడుండడమే మర్యాద'' అంది.

పావని ముఖం మ్లానమైంది. తమ మీద ఆధారపడి చీమూ నెత్తురూ చంపుకుని బ్రతుకుతున్న

## సరదా

**ఎప్పుడూ షూటింగ్‌లతో బిజీగా ఉండే తారలు ఏ చిన్న అవకాశం దొరికినా సరదాగా గడపాలనుకుంటారు. 'రస్నాగళ్' అంకిత ఇప్పుడు వేసవి నెలవుల్ని ముంబయ్‌లో గడపాలనుకుంటోంది. లండన్‌లో షూటింగ్స్ బిజీలో ఉన్న అంకిత ఫ్రెండ్స్‌తో కలిపి ఎంజాయ్ చేయడానికి తానెంతో ఇంట్రెస్ట్ చూపిస్తానంటోంది. అంతేకాదు త్వరలో పాకిస్తాన్‌లో జరగనున్న ఇండో-పాక్ క్రికెట్ సిరీస్‌ని కనులారా తిలకించాలని ఉందంటోంది. అంకిత కోరికల్లో ఏవి నెరవేరతాయో చూడాల్సిందే.**

విద్యావతి ఈ ఇంటి మనిషి తను మాత్రం పరాయిది! కల్లోలమైనప్పుడే సముద్రం అవధులు దాటుతుంది. ఎంతో సహించాకే మనిషి అవధులు దాటుతాడు. తూట్లు తూట్లు పడ్డ పావని మనసు ఇంకేమాత్రం సహనాన్ని చూపించలేకపోయింది. వెంటనే హేళనగా అంది- "మీ అబ్బాయికి కూడా జీతమొస్తుందని నాకు తెలీదులెండి. నేను చెబుతున్నది నా జీతాన్ని గురించి"

వెంటనే రవి తలదూర్చాడు. "ఎంతేంటి బోడి జీతం?" అంతకంటే హేళనగా అడిగాడు.

## ఆనందం

**'ఆనందం'లో నటించి ఆనందంగా కెరీర్‌లో ముందుకి దూసుకుపోయిన రేఖ ఇప్పుడు చిన్న బడ్జెట్ చిత్రాల్లో నటించ బోనంటోంది. 'అవును. నా ఇమేజ్ ఇప్పుడు బాగా పెరిగింది. చిన్న బడ్జెట్ చిత్రాలకన్నా పెద్ద బ్యానర్‌లో రూపొందే భారీ బడ్జెట్ చిత్రాల్లో నటించడానికి తానెంతో ఇంట్రెస్ట్ చూపిస్తాను' అంటోంది రేఖ. ఈమెకి ఇంత భారీ చిత్రాల్లో నటించే అవకాశాన్ని ఎవరిస్తారో చూద్దాం.**

"బోడి జీతమే. ఒక్క ఐదేళ్లది పారెయ్యండి. నేనూ నా పిల్లలూ దర్జాగా బతికేస్తాం. నెలకి పదివేలు. ఏడాదికి లక్షా ఇరవై వేలు... ఐదేళ్లకి ఆరు లక్షలు" పావని తగ్గ లేదు.

"ఏం చేసావో! ఎవరికి దోచి తగలేసావో! లెక్కలన్నీ నీకే తెలియాలి"

"ఔను. ఉల్ఫాగా వచ్చిన డబ్బు కదూ, తాగి తగలేసాను"

"ఏమన్నావ్?" రవి చెయ్యి గాల్లోకి లేచింది.

ఆ పరిణామానికి అంతా నిశ్చేష్టులయ్యారు. పావని విసురుగా వెళ్లి బెడ్‌రూంలో తలుపేసుకుంది. వంటింట్లోంచి కూర్చుని చదువుకుంటుంటే ఈ గొడవంతా వింటున్న ప్రీతి ఒక్కసారి కేకలు పెట్టింది.

"అమ్మా తలుపులన్నీ వేసేసుకుంటోంది నాన్నా! తియ్యమను నాన్నా" అని.

రాజేష్ ఒక్కసారి బాహ్యస్పృహలోకి వచ్చినట్టే దబ దబ బెడ్రూం తలుపులు బాదాడు. "పావనీ! తలుపు తియ్యి. ప్లీజ్ తలుపు తియ్యి! తొందరపడకు. వాడి మాటలు పట్టించుకోకు పావనీ" ఆందోళన నిండిన అతని గొంతు ఒకవైపు.

"అమ్మా తలుపు తియ్యమ్మా!" ఏడుపుతో మిళిత మైన ప్రీతి గొంతు మరోవైపు.


పావని నిర్ణయాన్ని సడలించాయి. ఫేనుకి కట్టబోతున్న చీర-అలాగే వదిలేసి ఒక వైపు గడియ తీసి వచ్చి నిస్సత్తువగా మంచం మీద వాలిపోయింది.

"ఏంటీ పిచ్చిపని?" రాజేష్ ఆమెని ఆతృతగా దగ్గరకి తీసుకున్నాడు. ఆమె బావురుమని ఏడ్చేసింది.

"నేను.. ఎంతో అందంగా.. వున్నతంగా బతకాలనుకున్నాను. నా పిల్లలు పెద్ద చదువులు చదవాలని ఆశించాను. మీరు నన్ను ప్రేమగా గౌరవంగా చూడాలని కోరుకున్నాను. ఆఖరికి ఈరోజున నా బ్రతుకిలాగైపోయింది. వంశీ టెన్త్ తప్పాడు, అది నన్ను ముల్లులగా గుచ్చుతోంది. పెళ్లయిన పదిహేనేళ్ల తర్వాత కూడా నేనీ ఇంటికి పైదాన్నే. నా డబ్బు తింటారు. నా మీదికి చెయ్యెత్తుతారు"

"మగాడు.. వాడినంత రెచ్చగొడతావా?" రాజేశ్వరమ్మ అరిచింది.

రాజేష్ రెండు చేతులూ ఎత్తి దణ్ణం పెట్టేసాడు. "జరిగింది చాలు. నా మీదా, నా భార్యా పిల్లల మీదా మీకున్న గౌరవాభిమానాలకి ధన్యవాదాలు. దయచేసి ఎక్కడివాళ్లక్కడికి వెళ్లి పొండి" అన్నాడు.



కార్యభారమంతా తల్లికొదిలి, రవి తిరుగుప్రయాణమయ్యాడు. ఆరోజంతా పావని ఏడుస్తూనే వుంది. ఆమె చెప్పిన లెక్కలు రాజేష్‌ని దిగ్భ్రాంతి పరుస్తూనే వున్నాయి. ఆమె ఐదేళ్ల సంపాదన.. ఆరు లక్షలు. అంటే తనది కూడా ఇంచుమించు అంతే. అంత డబ్బు ఏమైనట్టు? తమ్ముడు అడిగినంత డబ్బిచ్చేవాడు. అతడు చేసే వ్యాపారాలకి పెట్టుబడి పెట్టి నష్టపోయాక ఆ అప్పులు తీర్చేవాడు. అతను చిట్టీలు పాడి డబ్బులు తీసుకుంటే తనా వాయిదాలు తీర్చేవాడు. అన్నిటికీ తల్లి సూత్రధారి.

* * *

ఒకసారి తెగించాక ఇంక దేనికీ వెనక్కి చూడకూడదనుకుంది పావని టీవీ మీద కూడా పెద్ద యుద్ధమే ప్రకటించింది. ఇంటి పనీ పిల్లల చదువు, ఆఫీసు- క్షణం తీరిక లేకుండా సతమతమవుతుంటే ఆమెకి టీవీలో ఏ ప్రోగ్రాములు వస్తున్నాయో చూసే తీరికుండదు. తన పనేదో తను ప్రశాంతంగా చేసుకోకుండా హాల్లో హోరెత్తిపోతుంటే టీవీని చూస్తే చాలా చిరాకు. నాకు విసుగనిపిస్తే కాస్త ఎంటర్‌టైన్‌మెంటు వెతుక్కోవాలిగానీ ఎంటర్టేన్‌మెంటే విసుగు పుట్టించడమేమిటి? అంటుంది.

టీవీ తీసికెళ్లి ఇంటిముందు సిటౌట్లో పెట్టేసింది. "మేం వెళ్లేదాకా ఇక్కడ కూర్చుని చూడండి. ఇంట్లో పనివేళా అంత సౌండుతో పెడితే ఏదీ తోచడంలేదు. అదీగాక ప్రీతి చదువుకోవాలి" అంది.

"ఏమిటే వీధిలో కూర్చుని టీవీ చూడాలా?" అరిచింది రాజేశ్వరమ్మ.

"ఐతే పెరట్లో పెట్టుకోండి"

రాజేష్ కలగజేసుకున్నాడు. "పావనీ! ఏంటీ గొడవ?"

విరుచుకుపడింది పావని. "నాది గొడవలా వుందా? వయసులో వున్నవాళ్లం మనకో గది లేదు. చదువుకుని పైకి రావల్సిన పిల్లలు.. వాళ్లకి కూర్చోడానికి ఇంట్లో నిశ్శబ్దమైన చోటే లేదు. ఈ దరిద్రపు టీవీ మాత్రం ఇల్లంతా ఆక్రమించుకుంటోంది. ఏముంటాయి అంత పడీపడీ అర్ధరాత్రి దాకా చూడడానికి?"

రాజేష్ ముఖం ఎర్రబడిపోయింది. నిన్న మొన్నటి దాకా అతనవే చూసేవాడు. వంశీ టెన్త్ ఫెయిలయ్యాక అతనికి మారాలనిపిస్తోంది. అందుకే పావనికి ఎదురు చెప్పలేకపోయాడు. ఆ సాయంత్రమే వెళ్లి రెండు బెడ్రూంలుగల ఇంటికి అడ్వాన్సిచ్చి వచ్చాడు. వెంటనే అందులోకి మారిపోయారు. టీవీ హాల్లో పెట్టబోయాడు మామూలుగా. "అక్కడ కాదు, మీ అమ్మగారికో గదిచ్చి అందులో పెట్టండి. ఆవిడని తలుపు దగ్గరగా వేసుకుని చూడమనండి" అంది పావని.

రెండ్రోజులు గడవకముందే అతని కోసం కంప్లెయింటు రెడీగా వుంది. పక్కింటామె వచ్చి పావనికి చెప్పిందిట- మీ అత్తగారు టీవీ చాలా సౌండు పెడుతున్నారు. మాకు ఇబ్బందిగా వుంటోంది అని.

తల కొట్టేసినట్టయింది రాజేష్‌కి. టీవీ తీసుకొచ్చి హాల్లో పడేసాడు. రాజేశ్వరమ్మ విజేతలా చూసింది.

పావని కేబుల్ సర్వీస్‌కి ఫోన్ చేసి డిస్కనెక్ట్ చేయించింది. రాజేశ్వరమ్మకి దిమ్మ తిరిగిపోయింది. రాజేష్‌కి కూడా. ఇన్నేళ్లు భార్యకి కాకుండా తల్లికి పెత్తనం ఇచ్చినందుకు అతనికి విచారం కలిగింది.

వంశీకి మంచి మార్కులే వస్తున్నాయి. టీవీకి దూరమవడంతో జడ్డితనం పోయింది. చురుగ్గా వుంటున్నాడు. తల్లి తపననీ తండ్రి నిస్సహాయతనీ గుర్తించాడు. నాయనమ్మ తెలీని తనాన్ని కూడా అర్థం చేసుకున్నాడు.

* * *

"మొత్తానికీ విప్లవాత్మకమైన మార్పులే వస్తున్నాయన్నమాట ఇంట్లో. బోల్డ్‌గా వుండాలే పావనీ! మన సమస్యలని ఎవరూ పరిష్కరించరు" అంది ప్రమద.

"విప్లవాలూ, గెలుపోటములే జీవితమైతే అందులో సుఖశాంతులకీ ప్రగతికీ చోటెక్కడుంటుంది? నేను కోరుకునేది సుఖశాంతులనీ, పిల్లలు పైకి రావటాన్నీ. అసలు మనకి సమస్యలెందుకుండాలి? బ్రతకడం చేతకాక కాదూ?" నిర్వేదంగా అడిగింది పావని.

* * *

రోజులు నిర్లిప్తంగా దొర్లిపోతున్నాయి. రాజేశ్వరమ్మ పూర్తిగా దిగిపోయింది. ఇంట్లో చోటు చేసుకున్న మార్పులు ఆవిడకి దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. నోట్లో నాలుకే లేనట్టుండే పావని ఇంతగా తిరగబడి రాజేష్‌ని మార్చెయ్యడం ఆమె జీర్ణించుకోలేకపోతోంది. మరోవైపు నవి ఇంట్లో పరిస్థితులు.. మనిషి కష్టాన్నైనా సుఖాన్నైనా మనసుతోటే అనుభవిస్తాడు. ఆ మనసు గుర్తిస్తేనే అది కష్టమో సుఖమో అవుతుంది.

* * *


వేణు ఆర్మీలో చేరడానికి వెళ్లాడు. అందరిలోనూ ఉలికిపాటు.

"వాడి మనసు చెదిరిపోయిందిరా! తోటి పిల్లాడు హాస్టల్లో వుండి చక్కగా చదువుకుంటుంటే తనకా రాత లేకుండా పోయిందని బాధపడి వెళుతున్నాడు. ఇద్దరూ ఒక్క ఇంటి పిల్లల్లా పెరిగారు. ఎప్పుడూ ఇలాంటి భేదభావం ఎరగరు" ఏడ్చింది రాజేశ్వరమ్మ.

రాజేష్ తలపట్టుకున్నాడు. పావనికీ కలుక్కుమంది. పెగానీ తను మెత్తబడితే మొయ్యాల్సిన ఆర్థికభారం గుర్తొచ్చి మనసు గట్టిపరచుకుంది.

ట్రెయినింగ్‌కి వెళ్లేముందు పెదతండ్రి ఇంటికొచ్చాడు వేణు.

"నువ్వు వెళ్లకురా! ఎవరో అక్కర్లేదు. నేనే నిన్ను చదివిస్తాను. ఈ వయసులో గొలుసులూ, గాజులూ నాకెందుకు? అమ్మేసి చదివిస్తాను" అంది రాజేశ్వరమ్మ. నాలుగు తులాల బంగారంతో ఏదీ అవదని తెలీని ఆవిడ అమాయకత్వానికి వేణు నవ్వాడు.




"ఎందుకురా వేణూ! ఇలాంటి నిర్ణయం తీసుకున్నావు? ఇద్దర్నీ ఒక్కసారి హాస్టల్లో వేసి చదివించడమంటే తూగలేకపోయాం. అదీగాక వాడు ఇంట్లో వుంటే సరిగ్గా చదివేవాడు కాదు. కానీ నీకేంట్రా ఇంటలిజెంటువి. మేథ్స్‌తో పీజీ చేస్తే మంచి ఫ్యూచరుంటుంది" అంది పావని బాధపడుతూ.

ఇందరు పెద్దవాళ్లుండి పసివాడిని ఆర్మీలోకి పంపడమంటే ఆమెకి ఎలాగో వుంది. వేణు పైవాడుకాదు. వంశీతోపాటే పెరిగినవాడు.కానీ ఆపడమెలా? మరిది కుటుంబాన్ని తాము పోషించలేరు. చిన్న నిట్టూర్పు విడిచింది. వేణు ఆమెకేసి తదే

కంగా చూసాడు. పెద్దనాన్న చాలా మంచివాడు. తమ కుటుంబానికి ఎంతో చేసాడు. ఆయన మంచితనాన్ని ఆఖరి అంచుదాకా వాడుకున్నారు. ఆఖర్లో పెద్దమ్మని కొట్టడానికి లేచాడు తన తండ్రి. ఆ దృశ్యాన్ని మర్చిపోలేకపోతున్నాడు.

మనిషిలో సంస్కారం పెరగడానికి కొన్ని సంవత్సరాల కృషి అవసరం. కొందరు వ్యక్తుల సహకారం కావాలి. కానీ అది వీగిపోవడానికి ఒక చిన్న సంఘటన చాలు. ఒక్క క్షణం చాలు. తండ్రి ఎలాంటివాడైనా గౌరవిస్తూనే వచ్చాడు వేణు. కానీ పావని మీద చెయ్యెత్తిన క్షణం ఆ గౌరవం నశించిపోయింది. దాని స్థానే అసహ్యం చోటు చేసుకుంది."నాకెలాంటి బాధగానీ ఎవరిమీదా కోపంగానీ లేవు పెద్దమ్మా! మా ఇంటి సమస్యకి ఒక పరిష్కారం కావాలి. మాకు కొంత క్రమశిక్షణ కావాలి. నేనిలా ఆర్మీలో చేరితే తమ్ముడికేదైనా ఆర్మీ కాలేజీలో సీటు కోసం ప్రయత్నించవచ్చు. డబ్బు పంపిస్తుంటే అమ్మని గొడవల్లేకుండా వుండనిస్తాడు నాన్న. ఎంత కాలం మీమీద ఆధారపడతాం"

## విధి విచిత్రం

**రాశి చిత్రాలు తగ్గినా ఒకప్పటి ఆమె చిత్రాలు ఆమె గురించి చెబుతాయి. ఇప్పుడామె చిన్నచిన్న చిత్రాలు, ఐటెం నెంబర్ సాంగ్స్‌లో నటిస్తోంది. బొద్దుగా, ముద్దుగా ఉండే రాశి ఇప్పుడు ఎంతో స్మార్ట్‌గా తయారైంది. మళ్లీ తనకి మంచి రోజులు రాకపోతాయా అన్న ఆశతో ఆమె ఎలాంటి ఆఫర్లొచ్చినా కాదనడం లేదు. విధి మనల్ని ఎలా మారుస్తుందో రాశిని చూస్తే తెలుస్తుంది.**



అన్నాడు. అతడిలో వచ్చిన మెచ్యూరిటీ తమ్ముడిలో ఇప్పటికింకా రానందుకు బాధేసింది రాజేష్‌కి. కన్నతండ్రికే లేనిది వేణు విషయంలో తను మాత్రం ఏం చెయ్యగలడు?

* * *

"బలిదానం" అంది ప్రమద. "పెద్దవాళ్ల తెలివితక్కువ తనానికి పిల్లలు బలవుతూ వుంటారు. నువ్వు తిరగబడకపోతే మీ పిల్లలు. ఇప్పుడు వాళ్ల పిల్లలు"

ప్రమద ఎంత తేలిగ్గా అనేసినా పావనికి మాత్రం బాధే మిగిలింది.